CHOOSE THE WORLD YOU WANT

FAIRTRADE

# వాతావరణ హామీల విషయంలో నిజాయితీగా ఉండండి – చిన్న కమతాల రైతులు, కార్మికుల్లో పెట్టుబడి పెట్టండి

**ప్రియమైన ప్రపంచ నాయకుల్లారా,**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 1.8 మిలియన్ ఫెయిర్ రైతులు, కార్మికుల పక్షాన మేము ఇది రాస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తినే ఆహారంతో పాటు అత్యవసర ఉత్పత్తులన్నింటినీ మేము పండిస్తున్నాం. కాని వాతావరణ సంక్షోభానికి సంబంధించిన విఫల హామీల కారణంగా ఏళ్లుగా వాతావరణానికి జరుగుతున్న నిర్లక్ష్యపూరిత హాని కారణంగా మా సామర్ధ్యం తీవ్రంగా దెబ్బతింటోంది.

- **ఉద్గారాలను తగ్గిస్తామని మీరు హామీ ఇచ్చారు.** అవి వాతావరణాన్ని తీవ్రంగా మార్చుతున్నాయి. వీటి కారణంగా ఒక రోజు మా పొలాలు ఎండిపోతున్నాయి. ఒక రోజు వరదలను చూస్తున్నాయి. అటు ఉద్గారాలు ప్రమాదకరంగా పెరిగిపోతున్నాయి. మీ లక్ష్యాలు మాత్రం  అడుగంటిపోతున్నాయి..
- **వాతావరణ ఫైనాన్స్ అందిస్తామని మీరు హామీ ఇచ్చారు** –వాతావరణం మారుతున్నా పంటలు పండించేందుకు మాకు సాయపడతామన్నారు. కాని, ఇంత వరకు మాకు అందింది ఏమి లేదు.
- **వ్యాపారాన్ని మార్చుతామని మీరు హామీ ఇచ్చారు** – దోపిడీదారు నుంచి భాగస్వామి వరకు. కాని, వాటాదారులు బిలియన్లు అర్జిస్తున్నారు, లక్షలాది రైతులు మాత్రమే కనీసం రోజు ఒక డాలర్ కూడా సంపాదించలేకపోతున్నారు.

ఉగాండాలో ముంచెత్తిన వరదలు, మడగాస్కర్‌లో కరువు, ఆఫ్రికన్ ఖండంలో మిడతల దాడి, తీవ్రమైన వాతావరణం కారణంగా ఇటీవలి కాలంలో పంటలు బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం  జనవరి, జూన్ నెలల్లో ఇప్పటి వరకు చూడన్నంత వేడిని ఆఫ్రికా చవి చూసింది.

మధ్య అమెరికాలో హరికేన్ ఈటా, అయోటా కారణంగానే ఒక్క హోండూరస్‌లోనే $2 బిలియన్ల నష్టం సంభవించింది. ఫెయిర్‌ట్రేడ్ రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. భారతదేశంలోని మా సభ్యులు తీవ్రమైన ఎండగాలులు, కరువులు, క్రమపద్ధతిలోలేని వర్షాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కొత్త ఐపీసీసీ అంచనాలు సూచిస్తున్నాయి. ఈ కారణంగా ప్రపంచ అవసరాలకు తగినస్థాయిలో పండించే మా సామర్థ్యాన్ని అది దెబ్బతీస్తుంది. మా వ్యవసాయ ఉత్పత్తులతో మా జీవితాలు ముడిపడి ఉంటాయి కాబట్టి మాలో పేదరికం మళ్లీ పెరుగుతోంది. కాని ఆ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. మా నేల, నీళ్లకు నష్టం సంభవిస్తుంది, వనరుల కోసం పోటీ పెరుగుతోంది. అదే సమయంలో నిరంతరం పెరుగుతున్న సామాజిక, ఆర్థిక ఒత్తిళ్లతో రైతులు, కార్మికులు తల్లడిల్లుతున్నారు.

ఈ హాని వ్యవసాయ కుటుంబాలకు చెందిన మహిళలపై అసమాన హాని కలిగిస్తుంది. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పనిచేసేవారికి లభించే వేతనం చాలా సందర్భాల్లో చాలా తక్కువ ఉంటుంది. ఈ పరిస్థితుల కారణంగా మా యువ జనాభా వ్యవసాయంలో ఉండేందుకు ఇష్టపడటం లేదు. దీనికి బాధ్యులు ఎవరు? వ్యవసాయమంటే పేదరిక ఉచ్చుగా భావిస్తూ కొత్త తరం ముందుకు రాకపోతే ఎవరు ప్రపంచానికి కావాల్సిన ఆహారాన్ని పండిస్తారు?

మరో విషయం కూడా మీకు చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా పొలాల్లో చోటుచేసుకుంటున్న మార్పులు మీకు కనిపిస్తూనే ఉన్నాయి. మొక్కలు నాటడం వలన ఘనాలో ఎండ బారి నుంచి కోకోకు, అలాగే కెన్యాలో తేయాకుకు రక్షణ లభిస్తోంది. అలాగే మొక్కల ద్వారా గ్వాటెమాలలో తేనెటీలకు ఆహార అందుబాటు పెరుగుతోంది. ఆఫ్రికా, మధ్య ప్రాచ్యం, లాటిన్ అమెరికా, కరేబియన్, ఆసియా, పసిఫిక్‌లోని ఫెయిర్‌ట్రేడ్ బృందాలు పంటలను ఎలా రక్షించుకోవాలో రైతులకు తెలియజేస్తున్నాయి.

పెరుగుతున్న మా బాధ్యతాయుతమైన కొనుగోలుదారుల భాగస్వామ్యం కారణంగా మా పొలాలను తట్టుకునేలా చేసి, రవాణా, వ్యవసాయ ఉద్గారాలను తగ్గించుకునేందుకు కావాల్సిన పెట్టుబడులు అందుకోగలుగుతున్నాం. ఎక్కడైతే నిజాయితీతో కూడిన వ్యాపార సంస్థలు మాకు నిజాయితీ ధరలు, నిజాయితీ వ్యాపార ప్రీమియం చెల్లించడం ద్వారా మా భవిష్యత్‌పై సరైన పెట్టుబడి పెడుతున్న చోట మా పోరాటపటిమ ఇప్పటికే పెరుగుతోంది.

ఈ కీలకమైన పనికి చెల్లింపు జరపాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు, కాఫీ పొదల్లో మొక్కలు నాటడం ద్వారా వాటికి ఎండ నుంచి రక్షణ లభిస్తుంది. ఆశించే తెగుళ్లు తగ్గుతాయి, వరద నష్టమూ తగ్గుతుంది. అదే సమయంలో ఉత్పత్తి ఖర్చు పెరుగుతుంది. రైతులకు ఒకవైపు జీవించేందుకు తగిన ఆదాయమే దొరకనప్పుడు ఈ కీలకమైన మార్పులకు డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది?

2050 నాటికి మార్పు అంటే చాలా ఆలస్యమవుతుంది. సంపన్న అధిక కాలుష్యకారక దేశాలుగా మీరు అనుసరణ, ఉపశమన చర్యల ఖర్చులు భరిస్తామన్న హామీని <u>ఇప్పుడు</u> నిలబెట్టుకోవాలి. కార్బన్ ఉద్గారాలు తగ్గిస్తామన్న హామీని ఇక ఎంత మాత్రం జాప్యం చేయరాదు. రవాణా లేదా ఇతర దేశాల

నుంచి సరుకుల దిగుమతి సహా మీ సొంతమైవి ఏవైతే నిజమైన ఉద్గారాల కోతను పట్టించుకోవో అలాంటి 'నెట్ జీరో కమిట్‌మెంట్స్"  మాకు సమ్మతం కాదు. ఒకవేళ అంతర్జాతీయ షిప్పింగ్ పరిశ్రమను ఒక దేశంగా పరిగణించినట్టు అయితే అది ప్రపంచంలోనే  ఏడో అతి పెద్ద ఉద్గారిణి అవుతుంది. [vii]

ఇప్పుడు ఈ చర్యలు చేపట్టాలని మిమ్మల్ని కోరుతున్నాం:

1. **వాతావరణ చేయూత కోసం $100 బిలియన్లు అందిస్తామన్న హామీని ఇప్పుడు మీరు నిలబెట్టుకోవాలి. అది రైతులు, కార్మికులకు నేరుగా చేరాలి,** తద్వారా మేము మొక్కలు నాటుదాం. మరింత తట్టుకునే పంటలు ప్రవేశపెట్టేందుకు, వచ్చే విపత్తుకు మేము సిద్ధంగా ఉండేందుకు, ప్రపంచానికి ఆహారం పండించటం కొనసాగించేందుకు మాకు వీలు కలుగుతుంది.

2. **మీ కర్బన్ ఉద్గారాల విషయంలో మీరు నిజాయితీగా ఉండాలి, శాస్త్రీయ సూచనలకు అనుగుణంగా వాటిని తగ్గించే ధైర్యం మీలో ఉండాలి.**  సంపూర్ణ శూన్యత విషయంలో మీరు నిబద్ధత కేవలం మీ దేశీయ ఉద్గారాలకే కాకుండా ఎగుమతి చేసుకునే వస్తువులకు సంబంధించిన కూడా లక్ష్యాలు, విధానాలు ఉండాలి. ఇతర దేశాల నుంచి మీరు కొనుగోలు చేసేవి  మాటల్లో కాకుండా నిజమైన కోతలు ఉండేలా చూడాలి. ఇందులో మీ దేశీయ నిర్ధారిత తోడ్పాటులో ఆకాశయానం, జలయానం కూడా ఉండాలి. ఈ కీలకమైన అడుగు మీరు చేపట్టాలి. మా వంతుగా మా కొనుగోలుదారులతో కలిసి పనిచేసేందుకు మేము సిద్ధం కాని, దానికి మీరు నాయకత్వం వహించాలి.

3. **ఫ్యూచర్ ట్రేడ్ లావాదేవీలు, నిజాయితీతో కూడిన తక్కువ కార్బన్ ఉత్పత్తి చేసేవిగా ఉండాలి,** అధిక-కార్బన్ వ్యాపారం తగ్గించాలి. వ్యాపార ఒప్పందాలు రైతులకు సాయపడేలా ఉండాలి. అలాగే సుస్థిరత, వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న వ్యాపారాలకు అడంగా ఉండాలి. శిలాజ ఇంధన ఉపయోగాన్ని తగ్గించాలి. అలాగే తవ్వకాలు, దోపిడీకారక మార్కెట్ కదిలికలను నిరుత్సాహపరచాలి.

4. **వ్యాపార నిబంధనలను బలోపేతం చేయాలి,** అవి సుస్థిర సప్లై వ్యవస్థల్లో పెట్టుబడి పెట్టేలా, రైతులకు సరైన ధరలు చెల్లించేలా, సప్లై వ్యవస్థలో పర్యావరణ సమస్యలకు బాధ్యత వహించేలా చూసేలా  వ్యాపార సంస్థలను ప్రోత్సహించాలి.  పర్యావరణపరంగా సునిశిత పరిశీలనను మేము కోరుకుంటున్నాం, తద్వారా చెట్ల నరికివేతపై వ్యాపార సంస్థలు చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నాం. అంతే కాదు ఈ చర్యలన్నీ రైతులపై భారం మోపకుండా అమలు కావాలని మేము ఆకాంక్షిస్తున్నాం.  అవసరమైతే  ఈ బాధ్యతలు నిర్వర్తించడంలో విఫలమైన వ్యాపార సంస్థలను  ఒత్తిడి చేసేందుకు మీరు సిద్ధంగా ఉండాలి.

గడిచిన రెండు సంవత్సరాలుగా కొవిడ్-19 ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. కాని, వాతావరణ సంక్షోభ విషయంలో మనం ఇప్పటికైనా స్పందించకపోతే అది సృష్టించే దుష్ప్రభావం కొవిడ్‌తో పోల్చితే ఎన్నో రెట్లు అధికంగా ఉంటుంది. ఈ క్షణాన్ని అర్థం చేసుకొని మా మాటలు ఆలకించి ప్రపంచాన్ని ఆహారం అందించే మా కృషి కొనసాగేలా చూడాలని ప్రపంచ ఆహార ఉత్పత్తిదారుల ప్రతినిధులుగా మేము మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**Signed on behalf of Fairtrade farmers and workers,**

FAIRTRADE AFRICA

**Mr Kouamé N'dri Benjamin-Francklin**

Producer Representative of Fairtrade Africa (FTA)

Board Member of FTA and Chairman of SCOOPS-ECAM, Yamoussoukro, Cote D'Ivoire

CLAC FAIRTRADE

**Mr Miguel Munguía**

Producer Representative of Latin American and Caribbean Network of Fairtrade Small Producers and Workers (CLAC)

President of CLAC and Manager of Educe-Cooperativa

FAIRTRADE NETWORK OF ASIA & PACIFIC PRODUCERS

**Mr Meher Pravakar**

Producer Representative of Network of Asia and Pacific Producers (NAPP)

Board Member of NAPP and Project Director at Pratima Organic Grower Group

For more information, contact:
**media@fairtrade.org.uk**
**communications@fairtradeafrica.net**